

వైద్య శిబిరానికి విశేష స్పందన


రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

ప్రజాశక్తి-పీలేరు

పెళ్లకూరు చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబి రానికి విశేష స్పందన లభించినట్లు ట్రస్టు యండి చాగణం గౌరీశంకర్, సిఇఒ సీతారామ నాయుడు తెలి పారు. బుధవారం పీలేరు ఆర్య వైశ్య కల్యాణ మండపంలో తిరుపతి శ్రీవేంకటేశ్వర అరవింద్ నేత్రలయం సహకారంతో కంటి పరీక్షలు, టాటా కేన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో కేన్సర్ పరీక్షలు, ట్రస్ట్ వైద్య బృందం రక్త పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలకు సీనియర్ వైద్య నిపుణుల బృందం చేత పరీక్షలు చేయించి, అవసరమైన వారికి తగు సలహాలు, సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. వైద్య శిబిరంలో 220 మందికి పరీక్షలు నిర్వహించి, వారిలో 70 మందికి ఉచిత మందులు, 50 మందికి ఉచిత కంటి అద్దాలు, 44 మందికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఎఒ కృష్ణ గల్లా, అరవింద్ నేత్రాలయ, టాటా కేన్సర్ ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

- సిఐటియు, ఎఐటియుసి, రైతు సంఘం నాయకులు



మాట్లాడుతున్న కార్మిక సంఘాల నాయకులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షకుల, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సిఐటియు, ఎఐటియుసి, రైతు సంఘం, బికెఎంయు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని సాగనంపాలని ఈ నెల 14వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం ఎఐటియుసి కార్యాలయంలో పట్టణ కార్యదర్శి ఇ.సికిందర్ అధ్యక్షతన కార్మిక సంఘాల నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మెస్ రాయుడు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేవర, బికెఎంయు నియోజకవర్గ కార్యదర్శి జి.నరసింహులు మాట్లాడుతూ 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పరచకుండా కార్మిక, రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని ధ్వజమెత్తారు. ఒకవైపున పెట్రోల్, డీజిల్, గ్యాస్, ధరలను విపరీతంగా పెంచేసి, ప్రజల నెత్తిన భారాలు వేయడమే కాక, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. దేశ సంపదను అంబాని, అదాని వంటి కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా దోచిపెడుతుందని విమర్శించారు. నరేంద్ర మోడీ పరిపాలనలో కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు కల్పించిన నరేంద్ర మోడీ రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత కార్మికుల హక్కులను కాలరాశారని మండిపడ్డారు. అదాని, అంబానీలను కుబేరులను చేసి రైతులను, వ్యవసాయ కార్మికులను అప్పులు పాలు చేశారని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకే మూడు నల్ల చట్టాలు తీసుకువచ్చారని పేర్కొన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చారన్నారు. భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారన్నారు. నిరంకుశ పరిపాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. బిజెపి ప్రభుత్వాన్ని గద్దించేందుకు అన్ని వర్గాల ప్రజలు ఏకం అవ్వాలన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు అన్ని పంటలకు 50 శాతం ప్రకారం మద్దతు ధరల చట్టం చేయాలని, కేరళ రాష్ట్ర విధానాన్ని అమలు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, జి.గంగయ్య పాల్గొన్నారు.

తెలుగుజాతి విలువైన రత్నం మొల్ల

- విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి


మొల్ల విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

తెలుగుజాతి విలువైన రత్నం మహా కవయిత్రి మొల్ల అని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని బంగ్లా సమీపంలో శాలివాహన కుమ్మర సేవా సంఘ అధ్యక్షుడు నాగేంద్ర అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహాకవయిత్రి మొల్ల విగ్రహా విష్కరణలో ముఖ్య అతిధిగా శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ వాల్మీకి మహర్షి సంస్కృత భాషలో రచించిన రామాయణాన్ని సామాన్యులకు అర్థమయ్యేలా తెలుగుభాషలో రచించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ అని పేర్కొన్నారు. పట్టణ నడిబొడ్డులో బంగ్లా వద్ద ఆమె విగ్రహం ఏర్పాటు అభినందనీయమన్నారు. విలువలతో కూడిన జీవిత సారాంశాలను సరళమైన కవితా, సాహి త్య సంపుటిగా.. సమాజానికి అందించిన గొప్ప రచయిత్రి మొల్లమాంబ అని.. ఆమె రచనలు అజరామరమని పేర్కొన్నారు. రామాయణ మహా గ్రంథాన్ని పలువురు వివిధ భాషలలో రచించారని వాల్మీకీ లాంటి మహనీయులు రచించిన రామాయణ గ్రంథాలను ఆధారం చేసుకుని మొల్లమాంబ తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే తెలుగు బాషలో మొల్ల రామాయణాన్ని సరళంగా రాయడం గర్వించదగ్గ విషయమన్నారు. గ్రంథ అవతారికతను బట్టి మొల్లమాంబ తక్కిన కవయిత్రుల లాగా గురువు వద్ద విద్యనభ్యసించలేదని, గోపవరపు శ్రీకంఠ మల్లేశుకృపను కవిత్వం చెప్పనేర్చినదని కూడా తెలుస్తోందన్నారు. సాధారణంగా కవులు వర్ణనలయందు జటిలమైన, సుదీర్ఘమైన సమాసములను ఉపయోగించి పాండిత్యప్రకర్షను చూపిస్తారని పేర్కొన్నారు. ఆతుకూరి మొల్ల 16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి అని, మొల్ల రచనా శైలి చాలా సరళమైనదని రమణీయమైనదన్నారు. తాళ్లపాక అన్నమాచార్యుల భార్య తాళ్లపాక తిమ్మక్క తర్వాత గొప్ప రెండవ తెలుగు కవయిత్రి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిని కుమ్మర శాలివాహన సంఘం వారు సత్కరించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి మాసన వెంకట రమణ, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, కౌన్సిలర్ కసిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, జానం రవీంద్ర యాదవ్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, మాజీ కో-ఆప్షన్ జాఫర్ అలీ ఖాన్, ఎంపిటిసి రేఖం నారాయణ, సాలివాహన సేవా సంఘ ప్రధాన కార్యదర్శి బాబు, ఉపాధ్యక్షుడు సుధాకర, గౌరవ అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, సుబ్బయ్య, వీరభద్రయ్య, కమిటీ సభ్యులు జనార్ధన, వెంకట రమణ, అమర, సంయుక్త కార్యదర్శి బండల సుబ్బయ్య పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎపిఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

ప్రజాశక్తి-కడప అర్బన్

ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వంతో చర్చించి త్వరలో పరిష్కారానికి కృషి చేస్తామని ఎపిఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.వి. శివారెడ్డి, సి. హెచ్.పురుషోత్తం నాయుడు అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, డి.రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఇరిగేషన్ కాంపౌండ్ నుంచి కోటిరెడ్డి సర్కిల్, సంధ్య సర్కిల్ మీదుగా జడ్పీ సమావేశ మందిరం వరకు ర్యాలీ నిర్వ హించారు. రాష్ట్ర అధ్యక్షులు శివారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి మనకు రావలసిన అన్ని డిమాండ్స్ త్వరగా పరిష్కరిస్తామన్నారు. 12 పిఆర్‌సి, పెండింగ్ డిఎలు, జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ పెండింగ్ బిల్లులు, పెన్షనర్స్ సమస్యలు, సరండర్ లీవ్, ఉపాధ్యాయ, వైద్య ఆరోగ్య ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం చేస్తామని పేర్కొన్నారు. ఎపిఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు మాట్లాడుతూ కె.వి.శివారెడ్డి 1985 నుంచి ఎన్‌జిఒ ఉపాధ్యక్షులుగా సంఘంలో చేరి, జిల్లా కోశాధికారిగా, సెక్రటరీ, 12 సంవత్సరాలు కడప జిల్లా అధ్యక్షులుగా ఉంటూ పోరాట యోధుడిగా అనేక ఉద్యోగుల సమస్యలు పరిష్కరించారని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగికి ఆత్మీయ బంధువుగా ఉంటూ మంచి పేరు సంపాదించారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మూడు సంవత్సరాలు పనిచేసి, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల మద్దతుతో ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికయ్యారని చెప్పారు. ఎపిజెఎసి చైర్మన్‌గా ఎన్నుకున్నారని తెలిపారు. లక్షలాది మంది ఉద్యోగుల డిమాండ్స్ సాధన కోసం కృషి చేస్తాడనే నమ్మకం అందరికి ఉందన్నారు. సి. హెచ్.పురుషోత్తం నాయుడు ప్రధాన కార్యాదర్శిగా సమర్థ వంతమైన నాయకత్వాన్ని పోషిస్తారని పేర్కొన్నారు.


శివారెడ్డిని సన్మానిస్తున్న ఎన్‌జిఒ నాయకులు

కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు దస్తగిరిరెడ్డి, ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్, కోశాధికారి రంగారావు, రాష్ట్ర కార్యదర్శులు జగదీష్, కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, రంజిత్ నాయుడు, రాంప్రసాద్, కర్నూల్, చిత్తూరు, అనంతపురం జిల్లాల అధ్యక్షులు వెంగల్‌రెడ్డి, రాఘవులు, చంద్రశేఖర్‌రెడ్డి, కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా నాయకులు, జడ్‌పి రాష్ట్ర అధ్యక్షులు నాగిరెడ్డి, జిల్లా అధ్యక్షులు మల్లేశ్వర్‌రెడ్డి, ఆర్‌టిసి రాష్ట్ర నాయకులు శివారెడ్డి, నాగముని, పెన్షనర్ల అధ్యక్షులు చెన్నారెడ్డి, అసోసియేషన్ ప్రెసిడెంట్ తిమ్మారెడ్డి, ఉపాధక్షులు శ్రీనివాసులు, నరసింహారెడ్డి, బాలపుల్లయ్య, జాయింట్ సెక్రటరీ పోలీరెడ్డి, జయలక్ష్మి, ట్రెజరర్ నిత్యపూజయ్య, సిటీ అధ్యక్షులు చిన్నయ్య, సెక్రటరీ శైలేశ్వరరెడ్డి, అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాసన్, ఉపాధ్యక్షులు పద్మనాభం, రాజగోపాల్‌రెడ్డి, చాందుబాషా, జాయింట్ సెక్రటరీ, మోహన్‌రెడ్డి, శుభాషిణి, రాజు, బాదుల్ల, జిల్లాలోని అన్ని తాలూకా అధ్యక్షులు, కార్యదర్శులు, ఎన్‌జిఒ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు : కలెక్టర్

ప్రజాశక్తి-సంబేపల్లి (రాయచోటి)

మండలంలోని పెద్దబిడికి సమీపంలోని చెరువులో ఉపాధి హామీ పథకం ద్వారా పర్కులేషన్ ట్యాంకు, ట్యాంక్ బండ్ ఏర్పాటుకు తగిన ప్రతిపాదనలు సమర్పించాలని డ్వామా పీడీ మద్దిలేటిని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఆదేశించారు. పెద్దబిడికి గ్రామ అభివృద్ధికి సంబంధించి వివిధ అంశాలపై అధికారులతో కలెక్టరు చర్చించారు. బుధవారం మండలంలోని పెద్దబిడికిలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీసీతా రామలక్ష్మణ హనుమత్ సమేత నూతన విగ్రహావిష్కరణ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్మిక, కర్మగారముల బాయిలర్లు, వైద్య సేవల శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ హరిజవహర్‌లాల్, రాయచోటి, వైయస్సార్ జిల్లా కలెక్టర్లు అభిషిక్త్ కిషోర్, విజయ్‌రామరాజు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజలు ముఖ్య అతిథులకు ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం శ్రీసీతారామ లక్ష్మణ హనుమత్ సమేత నూతన విగ్రహావిష్కరణ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలను ముఖ్య అతిథులు ప్రారంబిచారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో ముఖ్య అతిథులకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో రాయచోటి ఆర్‌డిఒ రంగస్వామి, డ్వామా పీడీ మద్దిలేటి, అన్నమయ్య జిల్లా దేవాదాయ శాఖ అధికారి విశ్వనాథ్, సంబేపల్లి తహశీల్దార్, ఎంపిడిఒ, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.


అన్నమయ్య, వైఎస్ఆర్ జిల్లాల కలెక్టర్లను సన్మానిస్తున్న గ్రామ ప్రజలు

ఎస్‌బిఐ లైఫ్ బీమాతో భవిష్యత్తుకు ధీమా

- సీనియర్ డివిజనల్ మేనేజర్ ఆర్.సురేష్‌బాబు

ప్రజాశక్తి-మదనపల్లి

ఎస్‌బిఐ బీమాతో వినియోగదారుల భవిష్యత్తుకు ధీమా లభిస్తుందని ఎస్‌బిఐ లైఫ్ సీనియర్ డివిజనల్ మేనేజర్ రాయపాటి సురేష్‌బాబు అన్నారు. బుధవారం స్థానిక అక్షయ రెస్టారెంటలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శశిధర్ అధ్యక్షతన లైఫ్ మిత్రలతో ఎస్‌బిఐ లైఫ్ స్కీంలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్‌డిఎం సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థి తులలో జీవిత బీమా ఆవశ్యకత, ప్రతి కుటుంబానికి పెట్టుబడి, పొదుపు పథకాలు చాలా ముఖ్యమని వివరించారు. మార్చి నెలలో వ్యాపారస్తులు, ఉద్యోగస్తులకు ట్యాక్స్ బెనిఫిట్స్ కొరకు ఎస్‌బిఐ లైఫ్‌ను సంప్ర దించాలని అన్నారు. కుటుంబ యజమాని బీమా ఆ కుటుంబానికి రక్షణ కల్పిస్తుందని అన్నారు. అనం తరం ఏరియా ట్రెనింగ్ మేనేజర్ జి.రవి శంకర్‌బాబు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి జీవిత బీమా ఎంతో అవసరమన్నారు. పొదుపు పథకాల గురించి కస్టమర్లు, డిస్ట్రిబ్యూటర్లకు వివరించారు. ఎన్నో వినూత్నమైన జీవిత బీమా పథకాలను ఎస్‌బిఐ లైఫ్ అందిస్తోందని, వినియోగదారులు వీటిని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. కార్యక్రమంలో యూనిట్ మేనేజర్లు సి.చిన్న సిద్ధులు, పి.శ్రీనివాసులు, జాకీర్ హుస్సేన్, ముదసర్ అహ్మద్, కల్పనారెడ్డి, పవన్‌కుమార్, భువన్ చంద్ర, లైఫ్ మిత్రాలు పాల్గొన్నారు.



బీమా వివరాలు పట్టిక విడుదల చేస్తున్న ఎస్‌డిఎం సురేష్


విద్యార్థికి జ్ఞాపికను అందజేస్తున్న చిత్తూరు జిల్లా డిఇఒ దేవరాజు

జాతీయ స్థాయికి రెండు ప్రాజెక్టులు ఎంపిక

ప్రజాశక్తి-రాయచోటి

జాతీయ స్థాయి ఇన్‌స్పెయిర్ మనాక్ పోటీలకు అన్నమయ్య జిల్లా నుండి రెండు ప్రాజెక్టులు ఎంపికైనట్లు జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి తెలిపారు. కలకడ మండలం, ఎర్రయ్యగారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రుక్సానా రూపొందించిన సీడ్స్ షోయింగ్ మెషిన్, కలికిరి మండలం సైనిక్ పాఠశాలకు చెందిన నిహాల్ కృష్ణ రూపొందించిన రిమోట్ కంట్రోల్ ఫీల్డ్ స్మోకర్ అను ప్రాజెక్టులు జాతీయ స్థాయికి ఎంపికయ్యాయన్నారు. చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజు చేతుల మీదుగా వీరు ప్రశంసా పత్రాలు, జ్ఞాపకాలు అందుకొన్నారు. ఈనెల 11 నుంచి 13వ తేదీ వరకు చిత్తూరు జిల్లా పలమనేరులో రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్ మనాక్ పోటీలు నిర్వహించారన్నారు. రాష్ట్రస్థాయి నుండి 306 ప్రాజెక్టులు ప్రదర్శించగా అందులో 24 ప్రాజెక్టులు జాతీయస్థాయికి ఎంపిక చేశారు అన్నారు. జాతీయ స్థాయికి ఎంపిక అయ్యేటట్లు ప్రాజెక్టులు రూపొందించిన విద్యార్థులను, వారికి గైడ్ చేసిన ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖాధికారి శివ ప్రకాష్ రెడ్డి, సైన్స్ అధికారి ఓబుల్‌రెడ్డి అభినందించారు.

తాగునీటి పైప్‌లైన్ ప్రారంభం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అభివృద్ధిలో మేటిగా రాయచోటి పట్టణాన్ని అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డులోని ఆవుల వాండ్ల పల్లెలో రూ.25 లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్డు, తాగునీటి పైప్‌లైన్ ప్రారంభ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషతో కలసి అయన పాల్గొన్నారు. స్థానిక కౌన్సిలర్ సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, కో-ఆప్షన్ సభ్యుడు అయ్యావారురెడ్డి ప్రజలు, నాయకులు ఘన స్వాగతాలు పలికారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పది, పదకొండు మాసాలలోనే పట్టణంలో గడప గడపకూ మన ప్రభుత్వం, మున్సిపల్ సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘ నిధులుతో పట్టణంలో రూ.20 కోట్ల అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. సుందరమైన రహదారుల నిర్మాణాలతో పట్టణానికి మరింత శోభవచ్చిందన్నారు. ఆవులవాండ్లపల్లెలో శ్రీకాంత్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి వెంకటేశ్వరరెడ్డి, కౌన్సిలర్లు సుగవాసి శ్యామ్, ఫయాజ్ అహమ్మద్, వీరభద్ర స్వామి ఆలయ కమిటీ సభ్యుడు రత్నశేఖరరెడ్డి, జానం రవీంద్ర యాదవ్, రియాజ్, నేలపాటి వెంకటేష్, నవాజ్ అలీ, పార్టీ పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్, జిఎండి ఇర్షాద్, మాజీ కౌన్సిలర్ ఆనంద్ రెడ్డి, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, ముదిరాజ్ యువసేన జిల్లా అధ్యక్షుడు విక్కీ దేవేంద్ర, కొత్తిమీర ప్రసాద్, మన్సూర్, ఫైరోజ్, ఖాజా, జావీద్, అమీర్, మాసాపేట ఎవి రమణ పాల్గొన్నారు.


శ్రీకాంత్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు


లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : జెసి

ప్రజాశక్తి-రాయచోటి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు. బుధవారం దేశ ప్రధాని నరేంద్రమోడీ పీఎం-సూరజ్ జాతీయ పోర్టల్ లాంచ్ కార్యక్రమంలో భాగంగా దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని 510 జిల్లాలకు చెందిన వివిధ పథకాల లబ్ధిదారులతో దూరదర్శన్‌లో వర్చువల్ విధానంలో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. కలెక్టరేట్‌లోని విసి హాల్ నుంచి జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, సోషల్ వెల్ఫేర్ డిడి జాకీర్ హుస్సేన్, బిసి కార్పొరేషన్ ఇడి జయసింహ, యుబిఐ రీజనల్ మేనేజర్ భాస్కర్, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. లబ్ధిదారులు ఏ రంగంలో అయితే రుణాలు పొందారో తీసుకున్న రుణాలను వాటికి మాత్రమే ఖర్చు చేసి వచ్చిన ఆదాయంతో తిరిగి రుణాలు చెల్లించాలన్నారు. రుణాలు తిరిగి బ్యాంకులకు చెల్లించడం వల్ల లబ్ధిదారులకు మళ్ళీ రుణం తీసుకునే అవకాశం కల్పిస్తారన్నారు. అన్నమయ్య జిల్లాలో 1270 మంది లబ్ధిదారులకు సంబంధించి సబ్సిడీ రుణాలు రూ.15.40 కోట్లకు సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు ముఖ్య అతిధులు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో వివిధ రంగాలలో రుణాలు పొందిన లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి విజయానికి వాలంటీర్లు కీలకం : 'చింతల'

ప్రజాశక్తి-పీలేరు

వైసిపి విజయానికి వాలంటీర్ల పాత్ర కీలకమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జివి.శ్రీనాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం పీలేరు మండల పరిధిలో పనిచేస్తున్న వాలంటీర్లు, సచివాలయ సిబ్బందితో వైసిపి రాష్ట్ర కార్యదర్శి హుమయూన్ అధ్యక్షతన స్థానిక పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటీరు వ్యవస్థను తప్పు పట్టిన ప్రతిపక్షాలే ఇప్పుడు అభినందిస్తున్నాయని అన్నారు. వాలంటీర్ వ్యవస్థ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మానసిక పుత్రికని, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నారని అన్నారు. వారు గౌరవ వేతనం కోసం కాకుండా జగన్మోహన్‌రెడ్డికి ఖ్యాతి తెచ్చేందుకే పనిచేస్తున్నారని కొనియాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీల విజయంతో పాటు జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయడం కోసం సైన్యంలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షాల మాటలకు ఎవరు తలవంచకుండా ధైర్యంగా వైసిపి విజయం కోసం సమిష్టిగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ బాధ్యులు సహదేవరెడ్డి, పీలేరు, కెవి పల్లి మండలాల ఇన్‌ఛార్జి పెద్దిరెడ్డి సుధీర్ కుమార్ రెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ అభివృద్ధి మండలి సభ్యులు డాక్టర్ షేక్ హబీబ్ బాష, పంచాయతీ సర్పంచ్ షేక్ జీనత్ షఫీ, వైస్ ఎంపిపి పెద్దోడు, ఎంపిటిసి ఇబ్రహీం, నాగరాజమ్మ, లక్ష్మి, కడప గిరిధర్‌రెడ్డి, మండల వైసిపి కన్వీనర్ దండు జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.


ప్రతిభ చూపిన విద్యార్థులతో ప్రిన్సిపల్ యువరాజ్

జాతీయ స్థాయిలో 'మిట్స్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మదనపల్లి : మదనపల్లి సమీపంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో మూడవ సంవత్సరము చదువుతున్న విద్యార్థులు తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్‌లోని డాక్టర్ ఎన్‌జిపి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జరిగిన హెనోసిస్ జాతీయ స్థాయి టెక్నికల్ సింపోసియం పోటీలలో ప్రతిభ కనపరిచి రెండు, మూడవ బహుమతులు పొందినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. వి.శరణ్, జి.తేజ పరిశోధన పత్ర పోటీలలో రెండవ బహుమతి హర్షవర్ధన్, తేజలు అదే పోటీలలో మూడవ బహుమతి పొందారని అన్నారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేసినట్లు ఆయన అన్నారు. ఎన్. అనిల్‌కుమార్, జె.అనూష, ఆర్.అరవింద్, వై. భరత్, ఎన్.దశరథరెడ్డి, ఎం.లక్ష్మీదేవిలు ఇతర పోటీలలో పాల్గొని ప్రతిభ చాటారని అన్నారు. గెలుపొందిన విద్యార్థులను కరస్పాండెట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ కల్పనఅభినందనలు తెలిపారు.


ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్‌పి

ప్రజాశక్తి-రాయచోటి

ఎలాంటి హింసాత్మక సంఘటనలు రీపోల్‌కు చోటు లేని ఎన్నికలే లక్ష్యం కావాలని స్వేచ్ఛాయుత ప్రశాంత వాతావరణ ఎన్నికలకు కృషి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. బుధవారం సాయంత్రం విజయవాడలోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి 2024 సాధారణ ఎన్నికల నిర్వహణ, సంసిద్ధత, చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లు, తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్లు ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఎస్పీ కృష్ణారావు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయగానే మోడల్ కోడ్ మార్గదర్శకాలను పక్కగా అమలు చేయాలన్నారు. నగదు, మద్యం రవాణా, మెటల్ వస్తువుల రవాణా పై నిఘా పటిష్టం చేయాలన్నారు. బోర్డర్ పాయింట్స్‌లోని చెక్ పోస్ట్ లలో కూడా నిఘాను పెంచాలని సూచించారు. ఎంసీఎంసీ, ఫ్లయింగ్, సర్వైవలెన్స్, వీడియో, పోలీస్ బృందాలు 24I7 ప్రకారం అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకుల నుంచి లక్షకు పైబడి విత్డ్రా చేసే వ్యక్తిగత, డిపెండెన్స్, రాజకీయ పార్టీల ఖాతాలు, ఆర్‌టిజిఎస్ ద్వారా ఒకరి నుంచి ఎక్కువ మందికి జరిపే నగదు లావాదేవీలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రోజువారి మద్యం అమ్మకాలపై నిఘా ఉంచాలన్నారు. గత ఏడాది ఇదే సమయానికి జరిగిన మద్యం అమ్మకాలను ద ృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం రోజువారి 30 శాతం పెరిగిన మద్యం అమ్మకాలపై కూడా ద ృష్టి పెంచాలన్నారు. విస్తృతంగా తనిఖీలు నిర్వహించి రూ.50 వేలకు మించిన నగదు, రూ.10 వేలకు మించిన వస్తువుల రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా భారీగా నలదు నిల్వలు, వస్తువులు నిల్వలు చేసినట్లు సమాచారం అందిన వెంటనే ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఇన్కమ్ టాక్స్ శాఖలను అప్రమత్తం చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఎంసిసి, ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టి బ ృందాల కార్యక్రమంపై నిర్దేశిత నమూనాలో రోజువారి నివేదికలను పంపాలని చెప్పారు. కలెక్టర్లు, ఎస్పీలు 24/7 పనిచేసేలా కమాండ్ కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి వాటి గురించి ప్రజల్లో విస్త ృతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. అంతకుముందుగా ఫామ్స్ పెండెన్సీ, ఫామ్ 7 పరిష్కారం, మీడియాలో మరియు రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం, ఓటరు కార్డుల ప్రింటింగ్ మరియు పంపిణీ తదితర అంశాలపై ముఖ్య ఎన్నికల అధికారి కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. విసిలో డిఆర్ఒ సత్యనారాయణరావు, ఎస్‌డిసి వెంకటసుబ్బయ్య, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న కెవికె కో-ఆర్డినేటర్ డాక్టర్ పాండురంగ

'ఆర్గానిక్ సర్టిఫికేషన్'పై అవగాహన

ప్రజాశక్తి-కలికిరి

స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో సేంద్రీయ వ్యవసాయంలో సర్టిఫికేషన్, మార్కెటింగ్ నైపుణ్యాల గురించి రైతులకు కెవికె కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.ఎన్.పాండురంగ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల్లో తెగులు నివారణకు మందుల పిచికారి వలన వాటి ఉత్పత్తులలో పురుగుమందుల అవశేషాలు ఏర్పడి ఆరోగ్యానికి హాని చేస్తాయని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యత గురించి వివరించారు. హైదరాబాదుకు చెందిన సేంద్రియ వ్యవ సాయ నిష్ణాతురాలు యోగమయి ఆర్గానిక్ సర్టిఫికేషన్ రకాలు, ఆర్గానిక్ సర్టిఫికేషన్ ఎలా పొందాలో, ఆర్గానిక్ ఉత్పత్తులను ఎలా మార్కెటింగ్ చేసుకోలనే అంశంపై అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు కెవికెలో వర్మీ కంపోస్ట్ యూనిట్, కోళ్లు, పొట్టేళ్ల పెంపకం, అజల్లా పెంపకం, వరిలో సేంద్రియ వ్యవసాయం, చిరుధాన్యాల సాగు గురించి రైతులకు వివరించారు.

15న బి.కొత్తకోట మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండల సాధారణ సర్వసభ్య సమావేశం 15న శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి నూర్జహాన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మండలంలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరుపై ఈ సమా వేశంలో చర్చించనున్నారన్నారు. వివిధ శాఖలకు చెందిన అధికా రులు తమ శాఖలకు సంబంధించి ప్రగతి నివేదికలను సిద్ధం చేసుకొని రావాలన్నారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపిపి, జడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని పేర్కొన్నారు.



వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

వేలం పాట ఆదాయం రూ.1.36 లక్షలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

వేలంపాట ద్వారా నిమ్మనపల్లి పంచాయతీకి రూ.1.36 లక్షలు ఆదాయం సమకూరినట్లు ఇఒపిఆర్‌డి చలపతిరావు తెలిపారు. బుధవారం స్థానిక సచివాలయంలో సర్పంచ్ పాపులమ్మ మల్లప్ప, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ గేటు వసూళ్లకు వేలంపాటను నిర్వహించారు. బస్టాండ్ గేటును పెద్దమాదిగపల్లెకు చెందిన రమణ రూ.1.36 లక్షలకు దక్కించుకున్నారు. బస్టాండ్ గేటు వేలం ద్వారా నిమ్మనపల్లి పంచాయతీకి రూ.1.36 లక్షలు ఆదాయం సమకూర్చినట్లు తెలిపారు. ఈ ఆదాయాన్ని పంచాయతీ అభివృద్ధికి, ప్రజలకు తాగునీటి సౌకర్యాలను మెరుగుపరచడానికి, ఉప యోగించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పాపులమ్మ, మల్లప్ప, సచివాలయ కార్యదర్శి రాజేష్ పాల్గొన్నారు.

ఎన్నికల విధులు బాధ్యతతో నిర్వర్తించాలి

ప్రజాశక్తి-కలికిరి

ఎన్నికల విధులను అధికారులంతా సమన్వయంతో బాధ్యతగా నిర్వర్తించాలని ఎంపిడిఒ రామకృష్ణ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి పట్ల మండల స్థాయి అధి కారులకు బుధవారం ఎంపిడిఒ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా త్వరలో రానున్న ఎన్నికల కోడ్‌ను దృష్టిలో పెట్టుకుని అధికారులంతా ఎన్నికల నియమావళికి లోబడి తమ విధులు నిర్వహించాలని అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బాధ్యతగా వ్యవహరించి ఎన్నికల సజావుగా జరిగేటట్లు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, మేజర్ పంచాయతీ ఇఒ గోవర్ధన్, ఎంఇఒ, ఆర్డబ్ల్యుఎస్ ఎఇ, పంచాయతీరాజ్ ఎఇ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



వీడ్కోలు సమావేశంలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని జడ్‌పి ఉన్నత పాఠశాల అనంతంపల్లిలో బుధవారం పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల కమిటీ చైర్మన్ పసుపులేటి వెంకట రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పదవ తరగతి ఒక మూల స్తంభమని అన్నారు. నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు నిర్దేశిత ప్రణాళికను అనుసరించాలని తెలిపారు. పది ఫలితాలు విద్యార్థి భవితను దిశా నిర్దేశం చేస్తాయని, విద్యార్థి సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని తెలిపారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు సం యుక్తంగా మాట్లాడుతూ లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరమని అన్నారు. ఇష్టంతో కష్టపడి చదివి పాఠశాలలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలన్నారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి భరతనాట్యం తదితర నృత్యాలను, జానపద కళ రూపాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా నీటి శుద్ధి యంత్రం

- విద్యార్థులకు ట్యాంకర్ నీరే గతి..!
- పట్టని అధికారులు



నిరుపయోగంగా ఉన్న నీటిశుద్ధి యంత్రం



ట్యాంకర్ నీటిని తాగుతున్న విద్యార్థులు



మలినాలతో ఉన్న నీరు

ప్రజాశక్తి-పుల్లంపేట

విద్యార్థులకు శుద్ధి జలాన్ని అందించాలని ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన శుద్ధి జల మిషన్ నిరుపయోగంగా మారింది. నాలుగేళ్లుగా నీటి శుద్ధి యంత్రం మరమ్మతులకు నోచుకోక పోవడంతో ట్యాంకర్‌లో మలి నాలు, పురుగులు కలిగిన నీటినే తాగి విద్యా ర్థులు అనా రోగ్య బారిన పడుతున్నారు. మండల పరిధిలోని అనంతంపల్లి జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి జల యంత్రం నిరు పయోగంగా ఉంది. నాడు-నేడు పనులలో భాగంగా శుద్ధి జల యంత్రాన్ని 2020లో పాఠశా లకు మంజూరు చేశారు. నాలుగేళ్లుగా ఆ యంత్రం నిరుపయోగంగానే ఉందే తప్ప విద్యార్థులకు ఉపయోగ పడటం లేదు. ఈ సమస్యపై విద్యార్థుల తల్లిదండ్రులు అధికారుల దృష్టికి తీసు కెళ్లినా మరమ్మతులు చేయిస్తామని చెబుతున్నారే తప్ప పట్టిం చుకునే వారే లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయులకు వాటర్ క్యాన్‌లో ఫిల్టర్ నీటిని తాగుతున్నారని, విద్యార్థులు ట్యాంకర్‌లో మలినాలతో నిండిన నీటిని తాగుతున్నారని అన్నారు. విద్యార్థులకు ఏవైనా అనారోగ్య సమస్యలు సంభవిస్తే దానికి కారకులు ఎవరని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఒక పక్క ప్రభుత్వం నాడు-నేడు పనుల కింద ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పిస్తున్నామని చెబు తున్నారేతప్ప వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాఠశాలలో నీటిశుద్ధి యంత్రానికి మర మ్మతులు చేయించి విద్యార్థులకు శుద్ధ జలాన్ని అందించాలని కోరారు.గతంలో డిఇఒ, ఎంఇఒలను వివరణ కోరగా నీటి శుద్ధి యంత్రాన్ని అదే కంపెనీకి చెందిన వారే మరమ్మతులు చేయాలని, త్వరగా చేయిస్తామని చెప్పారు.అధికారుల మాటలు నీటి మూటలు గానే మిగులుతున్నాయని, పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

ప్రజల ముంగిటకే సంక్షేమ ఫలాలు : 'కొరముట్ల'



కొరముట్లకు గజమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు

ప్రజాశక్తి-పుల్లంపేట

ప్రజల ముంగిటకే ప్రభుత్వ ఫలాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ముక్కావారిపల్లి, దళితవాడ, అరుంధతివాడ, తురకపల్లె గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అక్కడే ఉన్న మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకే పాలన తీసుకొచ్చారని అన్నారు. మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకవచ్చేందుకు సిఎం జగన్ కృషి చేస్తు న్నారని అన్నారు. నాడు-నేడు ద్వారా విద్య వ్యవస్థలో అనూహ్య మార్పులు తీసుకొచ్చారని, విద్య, వైద్యం గురించి పేద బడుగు బలహీన వర్గాల గురించి సిఎం ప్రత్యేక చొరవ చూపు తున్నారని తెలిపారు. గ్రామంలో పర్యటిస్తున్నప్పుడు నాడు-నేడు పనులను పరిశీలించి వాటి నిర్మాణ స్థితిగతుల గురించి సంబంధిత అధికారులు అడిగి తెలుసు కున్నారు. ప్రజల నుంచి వస్తున్న వినతులను సమస్యలను అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎపి స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి, ఎంపిపి చీర్ల నాగమ్మ, తహశీల్దార్ శేషగిరిరావు, జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, ఎపి టూరిజం డైరెక్టర్ సాయి కిషోర్‌రెడ్డి, మండల కన్వీనర్లు కేత చక్రపాణి, చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ హేమ నవర్మ, జడ్‌పిటిసి రత్నమ్మ, ఎంపిటిసి విజయ్, సర్పంచ్ పాపిరెడ్డి, గుంతకల్ రైల్వే బోర్డు మెంబర్ తల్లెంభరత్, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, రూపేష్‌రెడ్డి, చింతకొమ్మదిన్నె రామమోహన్ పాల్గొన్నారు.

బి.కొత్తకోటలో కేంద్ర బలగాల కవాతు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మదనపల్లి డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి నేతృత్వంలో కేంద్ర బలగాలతో కలిసి బుధవారం బి.కొత్తకోట పోలీసులు పట్టణంలో కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు తమ శాఖ సిద్ధంగా ఉందని, శాంతిభద్రతలకు విఘాతం కలిగే ఎటువంటి చర్యలను ఉపేక్షించబోమని హెచ్చరించారు. పట్టణంలోని దిగువ బస్టాండ్ నుంచి జ్యోతిచౌక్, బిసి కాలనీ, పిటిఎం రోడ్డు, రంగసముద్రం రోడ్డు, నాలుగు రోడ్ల కూడలి వరకు కవాతు నిర్వహించారు.కార్యక్రమంలో సిఐ, ఎస్‌ఐ, ఎఎస్‌ఐ బొజ్జ నాయక్, హెడ్ కానిస్టేబుల్ రవినాయక్, కానిస్టేబుల్ శేఖర, బి.కొత్తకోట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

నేడు సామాజిక వైద్యశాల ప్రారంభం : ఎమ్మెల్యే



సభా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

నియోజకవర్గ కేంద్రంలో సుమారు రూ.4.65 కోట్ల అంచనాతో నిర్మించిన 50 పడకల సామాజిక వైద్యశాలను భవనాన్ని గురువారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ చౌడేశ్వర్ తెలిపారు. బుధవారం ఆస్పత్రి ఆవరణలో సభాస్థలి ఏర్పాట్లపై నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వైయస్సార్ క్రాంతి పతం మహిళా సభ్యులకు చేయూత చెక్కులను నవరత్నాల్లో భాగంగా సొంతింటి కళ నెరవేర్చినం దుకు లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ కూడా పంపిణీ చేస్తారన్నారు.కావున అధికారులు ప్రజా ప్రతి నిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

చారిత్రక నాటక పితామహుడు 'కోలాచలం'

ప్రజాశక్తి-కడప అర్బన్

రామరాజు చరిత్ర, ప్రతాపాక్బరీయం, సుల్తానా చాందుబీ, శిలాదిత్య, మైసూరు రాజ్యం వంటి అనేక చారిత్రక నాటకాలను రచించి ఆంధ్ర చారిత్రక నాటక పితామహుడుగా కీర్తింపబడిన మేటి నాటకకర్త కోలాచలం శ్రీనివాసరావని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రామప్రసాదరెడ్డి అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో బుధవారం కోలాచలం శ్రీనివాసరావు 171వ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రామప్రసాదరెడ్డి, పరిశోధన కేంద్రం సిబ్బంది, పాఠకులు కలసి కోలాచలం శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రామప్రసాదరెడ్డి మాట్లాడుతూ రాయలసీమలో నాటక వికాసానికి బళ్ళారి కేంద్రమైందని, ధర్మవరం రామకృష్ణమాచార్యులు, కోలాచలం శ్రీనివాసరావు నాటక వికాసానికి కారకులన్నారు. మరాఠీ నాటక ప్రభావంతో కోలాచలం శ్రీనివాసరావు నాటక రచనకు పూనుకున్నారన్నారు. ఆయన 30కి పైగా నాటకాలు రాశారని, వాటిలో పాదుకాపట్టాభిషేకం, లంకాదహనం, శ్రీరామ జననం, సీతాకల్యాణం, కుశలవ వంటి పౌరాణిక నాటకాలు, సునందినీ పరిణయం, సీమంతిని, యువతీ వివాహం, మానవ పిశాచం వంటి సాంఘిక నాటకాలు న్నాయన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ తెలుగునేలలో నాటక ప్రదర్శనకు మొట్టమొదట నాటకశాలను నిర్మించిన గొప్పతనం కోలాచలందే నన్నారు. మరో గ్రంథాలయ సహాయకులు జి.హరిభూషణరావు మాట్లాడుతూ వేదాలను లోతుగా అధ్యయనం చేసి కొన్ని వందల ప్రసంగాలు చేశారన్నారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం జూనియర్ అసిస్టెంట్ ఆర్.వెంకటరమణ, పాఠకులు గంగయ్య, సురేష్, శ్రీరాములు పాల్గొన్నారు.



కోలాచలం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నాటకానికొక నవ్య దిశను నిర్దేశించిన 'కోలాచలం' : 'మూల'

చారిత్రక నాటక రచనలతో తెలుగు నాటకానికొక నవ్య దశను నిర్దేశించిన మహానుభావులు కోలాచలం శ్రీనివాసరావు అని వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. కోలాచలం171 వ జయంతిని పురస్కరించుకుని కడప రాజీవ్ కల్చరల్ క్లబ్‌లో ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర చారిత్రక నాటక పితామహులుగా ప్రసిద్ధులైన కోలాచలం శ్రీనివాసరావు తెలుగు నేలలో తొలి శాశ్వత ప్రదర్శన శాలను నిర్మించిన రంగస్థల నిర్మాత, నిర్వాహకులు అన్నారు. వీరు దాదాపుగా 30 నాటకాలు రచించారని, ప్రతి నాటకం ప్రజాదరణ పొందిందని, కొన్ని నాటకాలు ఆయనకు గొప్ప కీర్తిని సంపాదించి పెట్టాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రసిద్ధ రంగస్థల నటుడు ప్రకాశంను వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం వారు ఘనంగా సత్కరించారు. కార్యక్రమములో గంగయ్య, బాల ఓబయ్య, ఓబులేసు మొదలైన ప్రసిద్ధ రంగస్థల కళాకారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ అభయం..గ్యారంటీ పథకం

ప్రజాశక్తి-రామసముద్రం

ఇందిరమ్మ అభ యం గ్యారంటీ పథకమని కాంగ్రెస్ పార్టీ మదనపల్లి నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డిసాహెబ్, మండల అధ్యక్షులు ఖాదర్‌బాషా పేర్కొ న్నారు. కాంగ్రెస్ పార్టీ పథ కాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర భవిష్యత్తు బాగుపడుతుందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలంటే కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరాలని అన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానిగా చేసుకునేందుకు ప్రతి కార్యకర్త కష్టించి పనిచేయాలన్నారు. పిసిసి చీఫ్ షర్మిలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్తేజం వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ఆమె నాయకత్వంలో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మదనపల్లి రూరల్ మండల అధ్యక్షులు వై.సురేంద్రరెడ్డి, నిమ్మనపల్లి మండల అధ్యక్షులు పి.ముబారక్ ఖాన్, ఎస్‌సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఇ రవీంద్ర, మదనపల్లి పట్టణ ఉపాధ్యక్షులు పి.పాలేటి, పట్టణ మహిళా అధ్యక్షురాలు వై ఈశ్వరమ్మ, పట్టణ మైనారిటీ అధ్యక్షులు మహబూబ్ పీర్, అర్ నాగరాజు, జిల్లా మీడియా కో-ఆర్డినేటర్ ఎస్.ఎం.రఫీ, అన్వర్, రమేష్, అమీర్ జాన్, భానుప్రకాష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రెడ్డిసాహెబ్



ఆటో డ్రైవర్లకు స్టిక్కర్లు, ఐడి కార్డులు అందిస్తున్న సిఐ

ఆటో డ్రైవర్లకు అవగాహన

ప్రజాశక్తి-కలికిరి

ఆటో డ్రైవర్లు నియమ నిబంధనలు పాటించాలని సిఐ మోహన్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌కు మండల కేంద్రంలోని ఆటో డ్రైవర్లను పిలిపించి వారికి ఆటో నడిపే సమయంలో డ్రైవర్ల పాటించాల్సిన నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా ఆటో ఎక్కినా, కనిపించినా స్థానిక పోలీసులకు సమాచారాన్ని ఇవ్వాలని సూచించారు.ఆటోలో ప్యాసింజర్ ఎక్కినప్పుడు మహిళలపై బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, సీటింగ్ కెపాసిటీ నుంచి అధికంగా ప్రయాణికులను ఎక్కించుకోకూడదని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. ఆటోలకు పోలీస్ సీరియల్ నెంబర్లు ఏర్పాటు చేసి వారికి ఐడెంటి కార్డు, స్టిక్కర్లను అందించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



కరపత్రాలను అందిస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం


ప్రజాశక్తి-కలకడ

మండలంలోని కలకడ కొత్తపల్లి, కోన పంచాయితీలలో బుధవారం టిడిపి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటి వెళ్లి టిడిపి రూపొందించిన మిని మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలతో కూడిన కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని విధాల నష్టపోయిందని, నష్టాన్ని పూరించడానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చంద్రమోహన్, టౌన్ ఇన్‌చార్జి జిలానీబాషా, జిరాక్స్ అలి, ఇర్ఫాన్, ఇమ్రాన్, కాంతారావు, జాఫర్ హుస్సేన్ ఖాజా హుస్సేన్ ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు రామానుజులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు. **పెద్దమండ్యం :** తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరపల్లి జయచంద్రరెడ్డి సతీమణి బుధవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండలం లోని దిగువ పల్లి, మందల వారి పల్లి, చిన్న చిన్న గ్రామాలల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి కూటమి రూపొం దించిన ఉమ్మడి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. మండలంలోని ప్రతి కార్య కర్త టిడిపి విజయానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు వితరణ

ప్రజాశక్తి-బి.కొత్తకోట

కర్ణాటక రాజధాని బెంగుళూరులోని ఎయిర్ హ్యూమన్ ఓల్డ్ ఏజ్ ఆశ్రమంలోని వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ తరపున బుధవారం నిత్యావసర సరుకులు పంపిణి చేసినట్లు ఆ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తగాది రాజశేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాదరణకు గురైన వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు తమ వంతు సహకారంగా నిత్యావసర సరుకులు అందించామని తెలిపారు. సమాజంలోని వృద్ధులు, దివ్యాంగులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. భవిష్యత్తులోను ఎయిర్ హ్యూమన్ ఓల్డ్ ఏజ్ ఆశ్రమానికి తమ ఫౌండేషన్ తరపున సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు.



తెప్పోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

భక్తిశ్రద్ధలతో తెప్పోత్సవం

ప్రజాశక్తి-కలకడ

మండలంలోని దేవళంపేటలో వెలిసిన శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా తెప్పోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త అఖిలేష్ తెలిపారు.గత పది రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం తెప్పోత్సవం, ఉంజల్ సేవ, ధ్వజా అవరోహణ కార్యక్రమంతో ఉత్సవాలు ముగిసినట్లు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మద్దిపట్ల వెంకట రమణనాయుడు, మల్లికార్జున నాయుడు, కుమార్‌నాయుడు, జనార్ధననాయుడు, రెడ్డిశేఖర నాయుడు, రమేష్‌నాయుడు పాల్గొన్నారు.

నేడు సబ్ స్టేషన్లకు భూమిపూజ

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి గురువారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పాగొండ ఖలీల్‌అహ్మద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 7 గంటలకు మండలంలోని గట్టుగ్రామం, నగర పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీల్లో విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తారని చెప్పారు. మండల, పట్టణ వైసిపి నాయకులు, జెసిఎస్ కన్వీనర్లు, గృహసారధులు, కార్యకర్తలు, పిఎల్‌ఆర్ కుటుంబ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

చీటీల నిర్వాహకుడు సుధాకర్‌రెడ్డిపై కేసు నమోదు

ప్రజాశక్తి-మదనపల్లి



మాట్లాడుతున్న సిఐ

చీటీల నిర్వాహకులు, ప్రధాన వ్యక్తి ఎయిర్ టెల్ సుధాకర్ రెడ్డి, మరో ఇద్దరిపై కేసునమోదు చేసినట్లు వన్ టౌన్ సిఐ వల్లి బాసు తెలిపారు. ప్రముఖ వ్యాపారవేత్త అయిన ఎయిర్ టెల్ సుధాకర్‌రెడ్డి వద్ద పట్టణంలో ఉద్యోగస్తులు, వ్యాపారవేత్తలు, ప్రభుత్వ ఉద్యోగులు, చీటీలు వేశారన్నారు. గత ఇరవై సంవత్సరాలుగా చీటీలు నడుపుతున్నారని అన్నారు. గత ఆరు నెలలుగా చీటీలు కట్టిన వారికి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడడం తో బాధితులు డిఎస్‌పిని కలిసి ఫిర్యాదు చేయడంతో వారిని ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వమని తెలుపగా బాధితులు ఫిర్యాదు చేశారని చెప్పారు. ఈ కేసులో ఎ1 సుధాకర్ రెడ్డి, ఎ2 కృష్ణారెడ్డి, ఎ3 బాషలపై కేసు నమోదు చేసినట్లు తెలి పారు. చీటీల నిర్వాహకుడు సుధాకర్‌రెడ్డి పరారీలో ఉన్నాడని బాధితులు తెలిపారు. చీటీలు వేసిన వారికి దాదాపు పది కోట్ల రూపాయలు వరకు ఉండవచ్చని సమాచారం.